www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 28 జులై 2024

5

తూర్పుగోదావరి



సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా పలు కోర్టులో సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో పెండింగ్ సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి కేసులను ఆయా కోర్టుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

లంకలను చుట్టేస్తున్న గోదారి

- ఇళ్లల్లోకి ప్రవేశించిన వరదనీరు
- కొట్టుకుపోయిన కూరగాయల పంటలు
- శనివారం రాత్రికి మరింత ఉగ్రరూపం
- భయం గుప్పెట్లో లంకవాసులు

గోదావరి మరోమారు ఉగ్రరూపం దాల్చింది. వరద నీరు లంకలను చుట్టేస్తోంది. ఇప్పటికే లంకల్లో కూరగాయల పంటలు, కూరపాదులు వరదనీటిలో కొట్టుకుపోయాయి. తాజా వరద లంకల్లోని ఆవాసాలను సైతం ముంచెత్తుతోంది. ఇదే ప్రవాహం కొనసాగితే శనివారం రాత్రికి లంక గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారు.

:: ప్రజాశక్తి - యంత్రాంగం ::



మామిడికుదురు మండల అప్పనపల్లి లంకలోకి చేరిన వరద నీరు



నీళ్లలో నానుతున్న ఇళ్లు

తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని లంకలను గోదావరి వరద ముంచెత్తుతోంది. లంకల్లో 1,150 వరకూ ఇళ్లు నీళ్లలోనే నానుతున్నాయి. పదిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని లంకగ్రామాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. రాత్రి వేళల్లో మెరకప్రాంతంలో ఉన్న ఇళ్లకు వెళ్లి తలదాచుకుంటున్నామని తెలిపారు. పగలు ఇళ్లకే వెళ్లి వండుకుంటున్నామని తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి వరద పెరగడంతో ఇళ్లకు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు. ముమ్మిడివరం మండలంలో గురజాపులంక, లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక, చింతల్లంక, పి.గన్నవరం మండలంలో శివాయలంక, చినకందపపాలెంలో ఇళ్ల చుట్టూ నడుంలోతు నీరు చేరింది. ఆలమూరు మండలంలో బడుగువాని లంక, తోకలంక అయినవిల్లి మండలంలో పల్లపులంక, అయినవిల్లిలంక, శానిపల్లిలంక, పొట్టిలంకల్లోకి భారీగా వరదనీరు వచ్చిచేరుతోంది. రామచంద్రపురం మండలం కోటిపల్లిలంక పూర్తిగా ముంపునకు గురైంది. ఇక్కడ రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. కపిలేశ్వరపురం మండలంలోని నారాయణలంక, కేదార్లంక, కోరుమిల్లి, అద్దంకివారి లంకల్లోకి వరదనీరు పంటపొలాలను పూర్తిగా ముంచెత్తింది. మామిడికుదురు మండలం అప్పనపల్లిలో బాల బాలాజీ ఆలయనికి వెళ్లే రహదారి జలదిగ్బబంధంలో చిక్కుకుంది. దీంతో ఆలయాన్ని మూసేశారు. అప్పనపల్లి పాటురేవు ప్రాంతంలో చెరువులు వరద నీట మునగడంతో మత్యసంపద కొట్టుకు పోయింది.

వేగంగా పెరుగుతున్న వరద

ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. శనివారం నాటికి భద్రాచలం వద్ద 53.60 అడుగులకు నీటి మట్టం చేరింది. దీంతో మూడో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ఇక్కడ వేగంగా నీటి ఉధృతి పెరుగుతోంది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 14 అడుగులకు చేరుకుంది. దీంతో మళ్లీ ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. కాటన్ బ్యారేజీ నుంచి 175 గేట్లను పైకి లేపి 13,20,274 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 9వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



లంకల నుంచి ఎడ్లబండిపై కొబ్బరికాయలను తరలిస్తున్న రైతులు



ఆత్రేయపురం మండలంలో అరటితోటల్లోకి ప్రవేశించిన వరద నీరు

కొట్టుకుపోయిన పంటలు

నాలుగురోజులుగా వరద ఉధృతికి కోనసీమ జిల్లా లంకల్లోని పంటలన్నీ కొట్టుకుపోయాయి. సుమారు 6 వేల ఎకరాల్లో కూరగాయలు, పండ్లు, పువ్వులు, తమలపాకుల పంటలకు నష్టం వాటిల్లింది. గోదావరి లంకల్లోని కొబ్బరితోటల్లోకి వరద నీరు చేరింది. అక్కడ కొబ్బరికాయలను తరలించేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పశుగ్రాసం లేక పశువులు అల్లాడుతున్నారు. దీంతో పశువులను పడవలపై తరలిస్తున్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తం

క్షణ క్షణానికి వరద పెరగడంతో కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏటిగట్లు, వరద ఏర్పాట్ల పర్యవేక్షణకు అసిస్టెంట్ ఇంజినీర్ స్థాయి అధికారులను నదీ తీరం వెంబడి 20 కిలోమీటర్లకు ఒకరిని నియమించారు. బలహీనంగా ఉన్న ఏటిగట్ల వద్ద ఇసుకబస్తాలతో రక్షణ చర్యలను చేపట్టారు. రాజోలులో ముంపు ప్రాంతాలను కోనసీమ కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బోటులో వెళ్లి పరిశీలించారు. ముంపు బాధితులకు తాగునీటితో పాటూ బియ్యం, కూరగాయలు, నూనె, పప్పు వంటి నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నారు.

ఏటిగట్లను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలోపి పల్లంకుర్రు శివారు బూలావారి మొండి వద్ద బలహీనంగా ఉన్న ఏటిగట్టును సిపిఎం బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం తాత్కాలిక చర్యలు చేపట్టడం తప్ప శాశ్వత పరిష్కారం చూపట్లేదన్నారు. ఏటిగట్లు బలహీనంగా ఉన్నాయని, గండ్లు పడే అవకాశం ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడ లేదని విమర్శించారు. వరద సమయంలో మాత్రమే ఇసుక బస్తాలను వేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపడుతున్నారని, శాశ్వత పరిష్కారంగా రివిట్ మెంట్ వాల్ నిర్మాణం చేపట్టడం లేదన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. 2022 తరహా వరద వస్తే గట్లు తెగి అనేక గ్రామాలు నీటి మునిగి తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఉండే అవకాశం ఉందన్నారు. ఇలాంటి ప్రమాదం చోటుచేసుకోకముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏటిగట్లను పటిష్టం చేస్తామని గత ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయలేదన్నారు. నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని ఏటుగట్లు నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, పొలమూరి శ్రీనివాసరావు, విపర్తి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బలహీనంగా ఉన్న ఏటి గట్టును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ముంపు ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం


మండలంలో ముంపు ప్రాంతాలను ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ శనివారం పరిశీలించారు. బొబ్బిల్లంక-ములకల్లంక మధ్య వరద ఉధతి మరింత పెరిగింది. ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ఎంఎల్ఎ బలరామకృష్ణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి ఆ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ములకల్లంక, బొబ్బిల్లంక మధ్య ఏళ్ల తరబడి సమస్యగా ఉండిపోయిన వంతెన నిర్మాణ పనులపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామన్నారు. భారీ వర్షాల కారణంగా ఆశ్రయం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు బత్తిన నగర్, ఆళ్వార్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, స్వరూప్ నగర్, సాయిదుర్గా నగర్, నారాయణపురం, సైక్లోన్ కాలనీ, గాదిరెడ్డి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యమును గమనించి సహకరించాలని కోరారు.

కార్టూ'నిజం'



ప్రాధాన్యతా కార్యక్రమాలపై దృష్టి : మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి-నిడదవోలు

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యతా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అమలు చేయాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. శనివారం నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నిన మాట్లాడారు. నిడదవోలు పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో చర్చించి నిధులు సమీకరించి రహదారులు, డ్రైన్స్, మురుగునీటి కాలువలు, తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు మీద ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు కాని తర్వాత ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. అధికారులు ఏ విధమైన అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. పట్టణంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, మెయిన్ రోడ్డులో ఎల్ఇడి దీపాలు, 22వ వార్డులో సిమెంటు రోడ్డు తదితర పనులకు కౌన్సిల్‌లో చర్చించి ఆమోదించారు. వైసిపి హయాంలో భాగంగా 1200 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వలేదని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని మంత్రికి వినతిపత్రం అందించారు. అనంతరం మంత్రి దుర్గేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, వెలగాడ బాలరాజు, కమిషనర్ పి.రామ్ గోపాల్ రెడ్డి, ఇఇ ఎ.మాధవి, ఆర్.ప్రసాద్, శివప్రసాద్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

ఇసుక పంపిణీలో హేతుబద్ధత పాటించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఇసుప పంపిణీ విషయంలో హేతుబద్ధత కలిగి ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం రెవెన్యూ, రవాణా, మైన్స్, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక రవాణా కోసం వినియోగించే వాహనాల యజమానులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చార్జీలను వసూలు చేయాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఇసుక ముడి సరుకు విషయంలో ప్రజల నుంచి ఎటువంటి రుసుమూ వసూలు చేయడం లేదని కేవలం ఇసుక తవ్వకాలు, లోడింగ్, రవాణా ఛార్జీలు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. వాహనదారులు, వినియోగదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే వసూలు చెయ్యాలని, అంతకంటే ఎక్కువగా నమోదు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించాఉ. అనధికారికంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ ఎస్. తేజ్ భరత్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, జిల్లా రవాణాఅధికారి కెవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు పంచాయతీలో డిపిఒ తనిఖీలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామ పంచాయతీని శనివారం జిల్లా గ్రామపంచాయతీ అధికారి దాసరి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకమైన దృష్టి సారించాలని సూచించారు. ఎప్పటికప్పుడు చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాలని శానిటేషన్ విషయంపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని, ప్రతిరోజు క్లోరినేషన్ చేసిన మంచి నీరు మాత్రమే ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఆ తరువాత చాగల్లు సెంటర్లో 1.50 లీటర్ల ఒహెచ్ఎస్ఆర్ ట్యాంక్ వద్ద పంచాయతీ ఫిట్టర్ సుబ్రహ్మణ్యం వినూత్నంగా ఏర్పాటు చేసిన లిక్విడ్ క్లోరినేషన్ మిషన్‌ను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ, పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్ పాల్గొన్నారు.

పలుచోట్ల శిక్షా సప్తాహ్ కార్యక్రమం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పలు పాఠశాలల్ల పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

తాళ్లపూడి మండలం గజ్జరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు ఎకో క్లబ్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఇతర అధికారులతో కలిపి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో స్థలం లేకపోతే ప్రభుత్వ కార్యాలయాల దగ్గర కానీ అవకాశం ఉన్న ప్రదేశాలలో కానీ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఎఎంఒ గౌరీ శంకర్, సిఎంఒ శ్రీనివాసరావు, ఎంఇఒలు బాలమణి, హెచ్ఎం జి.మోహన్ పాల్గొన్నారు.

పెరవలి మండలం కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలను విద్యార్థుల తల్లులు పాఠశాల ప్రాంగణంలో నాటారు. సర్పంచ్ భావన మధు పూర్ణ చంద్, ఉపాధ్యాయులు నేతల విజయ్ కుమార్, సుంకవల్లి దేవిశ్రీ పాల్గొన్నారు

సీతానగరం పువ్వాడ సత్యమాంబా మెమోరియల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీడీలు సింహాద్రి, శంకర్ రావు, ఎకో క్లబ్ కన్వీనర్, హెచ్ఎం సతీష్ బాబు, తమ్మయ్య పాల్గొన్నారు.

కడియం పర్యావరణాన్ని పరిరక్షించడం ఏ ఒక్కరిదో కాదని, ఇది అందరి సమిష్టి బాధ్యతని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.సుభాషిణి తెలిపారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన శిక్ష సప్తాహ్ ఆరో రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం 'ఎకో క్లబ్'ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లుల చేత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఎఎల్.ఎస్.టి కె.ఎస్తేరు రాణి, మండల విద్యాధికారులు ఎం.ఎస్ మణికుమార్, వై.నాగేశ్వరావు, గ్రీన్ కోర్ ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు, పీడీలు ఎం.డేవిడ్, వీరబాబులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మోర్త ఎంపీపీ నెంబర్ 2 పాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులు వారి తల్లులతో కలిసి పాఠశాల ఆవరణలో పూల మొక్కలు, కూరగాయల మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు అసైన్మెంట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉందుర్తి ప్రసన్నకుమార్, బాబూజీ, గోవింద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పోలిశెట్టి దుర్గా భవాని , హెచ్ ఎం ఎస్ ఎల్ వీ ప్రసాదరావు, సిర్రా కార్తీక్, మందపల్లి రాకేష్, కె.బేబి లక్ష్మీ

గోపాలపురం పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొవ్వూరుపాడులో పాఠశాల హెచ్ఎం మొక్కలను నాటారు.

గోకవరం మండలంలోని కొత్తపల్లి ఆదర్శ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ఆదర్శ కళాశాలల అధినేత ప్రగళ్లపాటి కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పర్యావరణ వేత్త కొమిర అంకారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ పి నాగమణి, ప్రిన్సిపాల్ త్రినాథ్, కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, డైరెక్టర్స్ సంతోష్, ప్రవల్లిక, ఉపాధ్యాయులు కామేష్, ప్రేమ్, పైడిరాజు, సంకీర్తన, భార్గవి, విజయ్ కుమార్,దీప్తి, దీపిక, రామలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.



తాళ్లపూడిలో మొక్కలు నాటుతున్న డిఇఒ వాసుదేవరావు

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి రూరల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నగరంలోని వథా జలాలు ఆవ డ్రెయిన్ ద్వారా ధవళేశ్వరం సాయి బాబా టెంపుల్ వద్ద గోదావరిలోకి పంపుతున్నారని తెలిపారు. వరదల సమయంలో పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నట్టు వివరించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని అంచనా వేసేందుకు మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. శానిటేషన్ పనులు చేపట్టాలని, గోదావరి గట్టు ప్రాంతాల్లో, ఇరిగేషన్ కాలువ ప్రాంతాల్లో ఆక్రమణలు తక్షణం తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఒ డి.శ్రీనివాస్, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌విఎస్.మూర్తి, డాక్టర్ గోరంట్ల శాంతారామ్, ఎం.శివ ప్రసాద్, బొప్పన నానాజీ పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

కొత్త చట్టాలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎస్ఐ పి.నాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రైమ్, సైబర్ క్రైమ్‌ల గురించి వివరించరాఉ. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో నాయ సహాయం గురించి వివరించారు. పొందవచ్చు విద్యార్థులు మదకద్రవ్యాలు వైపు అలవాటు పడకుండా ఉండాలని ఎవరైనా చెడు అలవాట్లు వెళ్లకుండా మంచి మార్గాన్ని వెళ్లాలని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు గురువులకు గ్రామాలకు పేరు తేవాలని ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని సూచించారు.

కమిషనర్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరపాలక సంస్థ నూతన కమిషనర్ కేతన్ గార్గ్‌ను ఎస్‌పి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం కలిసి అభినందించారు. సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి బాబూ రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ధారా ఏసురత్నం, దువ్వాడ రాజా, కోరుకొండ మురళీకృష్ణ, గంటి ప్రదీప్ కుమార్, గుబ్బల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఎంఎల్‌ఎ వాసు పరామర్శ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

చందా సత్రం పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులను ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసు శనివారం పరామర్శించారు. ప్రతి కుటుంబానికీ రూ.3 వేలు, 25 కిలోల బియ్యం, లీటర్ ఆయిల్ ప్యాకెట్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళదుంప, కిలో కందిపప్పు అందజేస్తామని తెలిపారు. వారికి అన్ని సదుపాయాలూ, భోజన వసతి కల్పిస్తామన్నారు. ఆయన వెంట ఎస్.దీపు, రెడ్డి మణి ఉన్నారు.



మార్ట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎలు మద్దిపాటి, ముప్పిడి

నల్లజర్లలో స్మార్ట్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

నిరుద్యోగ సమస్య నివారణకు, నాణ్యమైన వస్తువులు సరఫరాకు, రిలయన్స్ మార్ట్ ఎంతో దోహదపడుతుందని ఎంఎల్‌ఎలు మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నల్లజర్లలో రిలయన్స్ స్మార్ట్ బజార్‌ను శనివారం వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాణ్యమైన వస్తువుల సరఫరాకు స్మార్ట్ బజార్లు ఎంతో దోహదపడతాయన్నారు. కల్తీ లేని నాణ్యమైన సరుకులు తూకంతో ప్రజలకు మార్ట్ ద్వారా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కోర కన్నయ్య, యలమాటి శ్రీనివాస్, యద్దనపూడి బ్రహ్మారాజు, పసుమర్తి సతీష్, వల్లూరి సత్తిపండు, ఏలేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా భేటీ బచావో..

ప్రజాశక్తి–తాళ్లపూడి, వాగలు
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బల్లిపాడులో శనివారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల చదువు ఆవశ్యకతను వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భానుమతి, పాఠశాల హెచ్ఎం రాజు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.
వాగలు బ్రాహ్మణగూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మార్కొండపాడు సెక్టార్ సూపర్వైజర్ జి.శిరీష ఆధ్వర్యంలో చదువు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్ కె.లక్ష్మి అరుణ, శ్రీదేవి, ఎఎన్ఎం సుజాత పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి–గోపాలపురం
ఇటీవల వర్షాలకు ఇళ్లు పడిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించినట్టు తహశీల్దార్ డి.వనజాక్షి తెలిపారు. మండలంలో సుమారు 13 ఇళ్లు పడిపోయినట్టు తెలిపారు. వాటిలో కొన్ని పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో ఆ కుటుంబాలు నిరాశ్రయులైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిలు కృష్ణ, దివాకర్, టిడిపి నాయకులు రొంగల సత్యనారాయణ, జ్యేష్ఠ శ్రీధర్, కొడవటి చిన వెంకటేశ్వరరావు, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

460 మందికి వ్యాక్సిన్లు

ప్రజాశక్తి–నల్లజర్ల
మండలంలోని ప్రకాశంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 460 మంది విద్యార్థులకు నల్లజర్ల పిహెచ్‌సి సిబ్బంది టీడీ వ్యాక్సిన్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ, టెటనస్, డిఫ్తీరియా వంటి వ్యాధులు సోకకుండా విద్యార్థులకు ముందస్తు చర్యగా టీడీ ఇంజక్షన్లను ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్, ఎం.ధనలక్ష్మి, వాణి, శాంతకుమారి పాల్గొన్నారు.

ఘనంగా తల్లిదండ్రుల దినోత్సవం

ప్రజాశక్తి –దేవరపల్లి
స్థానిక భాష్యం స్కూల్లో శనివారం తల్లిదండ్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలసి వినోదభరిత ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రుల విలువను పిల్లలకు తెలియజెప్పేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇంఛార్జి వి.ఆంజనేయులు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం, తాళ్లపూడి
భారత రాష్ట్రపతిగా సేవలందించిన, భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం జీవితం ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు. ఆయన వర్ధంతి పరస్కరించుకొని రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె మాట్లాడారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఇ.చంద్ర శేఖర్, భౌతికశాస్త్ర విభాగాధిపతి సిహెచ్.కోమల లక్ష్మి పాల్గొన్నారు. తాళ్లపూడి మండలం రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు కలాం చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

మిల్కీ మష్రూమ్స్ పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగ అధ్యాపకులు టి.సోనీ, టి.సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు మిల్కీ మష్రూమ్స్ పెంపకంపై శిక్షణ పొంది విజయవంతంగా మష్రూమ్స్ పండించారు. కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్‌కె విద్యార్థులు, మైక్రోబయాలజీ అధ్యాపకులను అభినందించారు.

ముంపు బాధితులకు సాయం

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం
జిల్లాలో వరదలతో ముంపునకు గురైన 1,421 కుటుంబాలకు పునరావాస పరిహారం కింద నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందిస్తున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా నిత్యావసర సరుకులను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమక్షంలో అందజేసినట్టు తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కంది పప్పు ఒక కిలో, పామ్ ఆయిల్ ఒక లీటరు, ఉల్లిపాయలు ఒక కిలో, బంగాళా దుంపలు ఒక కిలో చొప్పున పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లాలో 529 మంది కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు.

లేఅవుట్లపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – సీతానగరం
అనుమతి లేని లేఅవుట్లు, భవనాల కొనుగోళ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎల్‌పిఒ ఎం.నాగలత తెలిపారు. శనివారం ఆమె మండలంలో పర్యటించారు. అనుమతులు లేని లేఅవుట్లను పంచాయతీ అధికారుల ద్వారా గుర్తిస్తున్నామన్నారు. వాటి రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేయాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అనుమతి లేకుండా వెంచర్లు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను విక్రయించడం చట్టరీత్యా నేరమని, కొనుగోలుదారులు కూడా పూర్తి అనుమతులు ఉంటేనే ప్లాట్లు కొనుగోలు చేయాలని, దరఖాస్తు చేసినంత మాత్రాన అనుమతి వచ్చినట్లు కాదని వివరించరాఉ. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా అనుమతి ఉన్న వాటికి మాత్రమే రిజిస్ట్రేషన్ల చేయాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించి రిజిస్ట్రేషన్లు చేసినా అవి చెల్లవని అన్నారు.

విద్యార్థికి పలువురి అభినందన

ప్రజాశక్తి–ముమ్మిడివరం
దారిలో దొరికిన డబ్బును పాఠశాల ఉపాధ్యాయురాలికి అందించిన విద్యార్థి నిజాయితీని పలువురు అభినందించారు. సిహెచ్.గున్నేపల్లి పంచాయతీ పరిధిలోని నల్లా వారి పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థి సూధా రోహిత్ శనివారం ఉదయం పాఠశాల కు వస్తున్న దారిలో రూ.600 దొరికాయి. వీటిని తీసుకుని రోహిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాణిక్యాంబకు అందజేశాడు. ఈ విషయం గ్రామస్తులకు తెలిసి, డబ్బు పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశారు.

పరీవాహక ప్రాంతంలో కలవరం..

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి
గోదావరి వరదలు పరీవాహక ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతోపాటు జిల్లాలోనూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి క్రమ క్రమంగా పెరుగుతోంది. అయితే గడిచిన పది రోజుల్లో తగ్గుతూ.. పెరుగుతూ దోబూచులాడుతోంది. తాజాగా ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. కేవలం వారం రోజుల వ్యవధిలో రెండో సారి రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయడం వరద తీవ్రతను అద్దం పడుతోంది. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో నివసించే ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వసతి కేంద్రాల్లో సౌకర్యాల లేమి వెంటాడుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నారు మడుల ముంపుతో రైతన్న దిగాలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా నారుమడులు ముంపునకు గురవటంతో రైతులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో సాగు ప్రారంభించిన విషయం విధితమే. గోదావరి వరదలతోపాటు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాల్వలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో వరద బాధితులకు కంటిమీద కునుకు కరువైంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా నాట్లు ముంపునకు గురయ్యాయి. గత ప్రభుత్వం కాల్వలు పూడిక తీయకపోవడంతో వ్యవసాయ భూములలో నీరు నిలిచిపోతోంది. పొలాల్లో నిలిచిన నీటిని దిగువకు తరలించేందుకు రైతులకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ప్రభుత్వం సకాలంలో స్పందించి పంట నష్టం అంచనా వేసి కాస్తంత ఊరట లభిస్తుందని రైతులు కోరుతున్నారు. నూతన ప్రభుత్వమైనా కాల్వల పూడిక తీతతోపాటు ఆధునికరణ వైపు అడుగులు వేయాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఊరట నివ్వని బడ్జెట్

కేంద్ర ప్రభుత్వం తాజా విడుదల చేసిన బడ్జెట్‌లో జిల్లాకు మరోసారి మొండి చేయి చూపించిందనే ఆవేదన జిల్లా వాసులలో వ్యక్తమవుతోంది. కాకినాడ పెట్రో కారిడార్ సెజ్ పరిశ్రమలకు ఎటువంటి ప్రోత్సాహకాలు ప్రకటించ లేదు. స్మార్ట్ సిటీ నిధులు, పిఠాపురం– కాకినాడ రైలు మెయిన్ లైన్ హామీ ఒట్టి మాటగానే మిగిలిపోయింది. మరోవైపు పోలవరం ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అని, నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చినప్పటకీ




పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసానికి కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం నిర్మాణం, ఇతర కీలక ప్రాజెక్టుల గురించి అధికార టిడిపితోపాటు ప్రతిపక్ష వైసిపి సైతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవటం ప్రజలను విస్మయానికి గురి చేసింది.

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పల్లెలతోపాటు పట్టణాలలోనూ పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రజారోగ్య విభాగాలను కార్మికుల కొరత వెంటాడుతోంది. తాజాగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పల్లెలు, పట్టణాలు చిత్తడిగా మారుతున్నాయి. శివారు ప్రాంతాలు దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో విష జ్వరాలు విజృంభించే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి


ఆదిత్యలో కలాంకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి – యంత్రాంగం
కాకినాడ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు మాట్లాడుతూ ఎందరికో మార్గదర్శకమైన మిసైల్‌మెన్, భారతరత్న అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థులందరు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ ఎస్.మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు తేజేశ్వరరావు, గౌరిప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చక్రధర్‌రావు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గురజనాపల్లి పద్మినీదేవి పాపారావు జడ్‌పి ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెచ్ఎం ఎ.సూర్యమోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజివి.శోభకర్, ఎ.సూర్యనారాయణ, ఎస్.నాగలింగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమృద్ధిపై దృష్టి పెట్టాలి


సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్ వేణుగోపాల్

ప్రజాశక్తి – సామర్లకోట
గ్రామాల్లో నీటి సమృద్ధి కోసం తగు ప్రణాళికలపై దృష్టి సారించాలని విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ జె.వేణు గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనీల 3వ బ్యాచ్ మూడవ రోజుల శిక్షణా తరగతులు ముగిశాయి. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో సంబంధిత శాఖల పాత్ర అనే అంశాలపై బృందాలుగా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులకు సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఫ్యాకల్టీ సభ్యులు శ్రీనివాసరావు, ఆంజనేయులు, ప్రసాద్, నీహారిక, వెంకటేశ్వర్లు, చక్రపాణిరావు, పద్మజ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించాలి



ప్రయోగాలు చేస్తున్న విద్యార్థిని

ప్రజాశక్తి – తాళ్లరేవు
విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి దానికి తగిన శిక్షణ అందిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరో హించగలరని ఎంఇఒ – 2 మోకా ఉమ అన్నారు. శిక్ష సప్తాహలో భాగంగా స్థానిక హైస్కూల్లో స్కిల్ డే, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఒకేషనల్ పిటిఐ టీచర్ కొప్పిశెట్టి అనంతలక్ష్మి, కెకె నాగ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌పైనా, ఒకేషనల్ అండ్ బ్యూటీ ట్రైనర్ యాళ్ళ వెంకటేశ్వర్లు, ఎం.సునీత విద్యార్థులకు కంప్యూటర్‌పై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం. జొన్నలగడ్డ ఆశాలత, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్కుల్లో పరిశుభ్రత పనులు

ప్రజాశక్తి – పెద్దాపురం
పట్టణ పరిధిలోని పార్కులలో పరిశుభ్రతా పనులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కెవి. పద్మావతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది, మేస్త్రిలు, సచివాలయ అసిస్టెంట్లు చేపట్టిన ఈ కార్యక్రమంలో నీటి నిల్వలు ఉండే ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టారు. స్థానిక నాగమ్మపేట, కొత్తపేట ప్రాంతాలలో స్వచ్ఛ వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి – గండేపల్లి
సూరంపాలెంలో ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడాలజీస్‌పై నిర్వహించిన 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ లెర్నింగ్ అకాడమీ సహకారంతో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఎసి) ద్వారా బోధనా పద్ధతులు మెరుగుపరచడం, అధ్యాపకులు వృత్తి పరమైన వృద్ధిని పెంపొందించడం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణలో వివిధ విభాగాలకు చెందిన 70 మంది అధ్యాపకుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.లక్ష్మి , కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ మాస్టర్ ట్రైనర్, ఇఎల్‌టి కన్సల్టెంట్ రుచి తోమర్,, టెరిటరీ మేనేజర్ మల్లికార్జున నాయుడు పచ్చిపాల రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. ముగింపు సమావేశంలో ప్రో–వైస్ ఛాన్సలర్(అకాడెమిక్స్) డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్– ఐ క్యూఎసి డాక్టర్ జి.రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

ముగిసిన నైపుణ్యాభివృద్ధి సదస్సు

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహించిన ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి సదస్సు శనివారం ముగిసింది. ఇండియన్ కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి నిర్వహించిన ఈ సదస్సులో టెక్నికల్ ట్రైనింగ్ ఆన్ ఆటోకాడ్ ఫర్ టెక్నిషన్స్‌కు సాంకేతిక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సులో డాక్టర్ జ్ఞానానందరావు నేతృత్వంలో డాక్టర్ నాగ ధీరాజ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ అజయ్‌కుమార్, సరస్వతి, జార్జ్ ఫెర్నాడజ్ శిక్షణ ఇచ్చారు. ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ పార్టిసిపెంట్స్‌ను తమ తమ విభాగాల్లో స్కిల్స్‌ను పెంపొందించడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు, డీన్ ఐక్యూఎసి డాక్టర్ జి.సంజీవ్‌రావు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి నాగసాయి మాట్లాడారు. పార్టిసిపెంట్స్‌కు సర్టిఫికెట్లు అందచేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి


మొక్కలకు నీళ్లు పోస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి – సామర్లకోట
పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగ స్వాములు కావాలని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శనివారం స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా పట్టణ పరిధిలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జె.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని, పచ్చదనంతో ప్రజారోగ్యం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, కూటమి నాయకులు వెంకటరమణ, కృష్ణమూర్తి, అడబాల కుమారస్వామి, నిమ్మకాయల కిరణ్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.2.38 లక్షల ఆదాయం

ప్రజాశక్తి – పెద్దాపురం
మండలానికి చెందిన తిరుపతిలో శృంగార వల్లభ స్వామి ఆలయానికి రూ.2.38 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వాహనాధికారి వడ్డి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ దర్శనం టికెట్లు ద్వారా రూ.1,56,590, అన్నదాన విరాళాల ద్వారా రూ.48,281, కేశఖండన ద్వారా రూ.4,080, తులాభారం ద్వారా రూ.300, నామకరణం ద్వారా రూ.200, లడ్డు ప్రసాదం ద్వారా రూ.18,690 ఆదాయం సమకూరిందన్నారు. అర్చకులు పురుషోత్తమా చార్యులు, నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి–ఆలమూరు
మండలంలోని నర్సిపూడిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మేలైన వ్యవసాయ పద్ధతులపై (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్) జిఏపి పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఎస్.లక్ష్మి లావణ్య మాట్లాడుతూ ముంపునకు గురైన వరి పొలంలో నీటిని తీసేసి 20 కేజీల యూరియా 10కేజీల ఎంఒపి వేయాలని రైతులుకు తెలిపారు. గ్రామ సభ ఏర్పాటు చేసి, బ్యాలెట్ బాక్స్ టెస్ట్ ద్వారా పలువురు రైతులును ఎంపిక చేశారు. పొలంబడికి, జిఎపి పొలంబడికి గల తేడాలను ఆమె తెలిపారు. రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించాలని మేలైన వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. అనంతరం విఎఎలు ప్రకృతి వ్యవసాయంపై రైతులు పాటించవలసిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ దునే స్వామినాయుడు, మాది సొసైటీ అధ్యక్షుడు రాయుడు బాబ్జి, ఉండమట్ల బాలకష్ణ, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

31న పెద్దాపురం కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి – పెద్దాపురం
ఈ నెల 31వ తేదీ ఉదయం 10.30 గంటలకు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ కెవి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. 32 అంశాలున్న అజెండాపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.


చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి – తాళ్లరేవు
రక్షణ చట్టాలపై కోరంగి ఫార్మసీ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎన్. సువర్ణ జ్యోతి అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు జరిగింది. మహిళల చట్టాలు, గృహహింస, బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్స్ చట్టంపై ఐసిడిఎస్ ఇఒ నళిని విద్యార్థులు కు వివరించారు. లింగ నిర్ధారణ పరీక్ష చట్టంపై 1098 డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చిట్టూరి కలికిమూర్తి, ఎఒ నాగరత్నమాల, ఎస్.రమ్య, వి.దేవిప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, కోరంగి శివారు సీతారామపురం మరిడమ్మ దొడ్డి కాపురస్తులు చీకట్ల సత్యనారాయణ గారి భార్య చీకట్ల సుశీల (38 సం॥లు) తెలియజేయునది ఏమనగా,
తాళ్ళరేవు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 7091/2022 గా రిజిష్టరీ కాబడిన క్రయ దస్తావేజు రీత్యా నాకు దఖలుపడిన 72.6 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ది. 18-07-2024వ సం॥ తేదీన మా ఇంటి వద్ద నుండి జిరాక్స్ కొరకు తీసుకొని వెళ్ళుచుండగా సీతారామపురం గ్రామంలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపరచవలెను.

అడ్రస్: చీకట్ల సత్యనారాయణ
W/o. చీకట్ల సుశీల, డోర్ నెం. 9-40
మరిడమ్మ దొడ్డి, కోరంగి శివారు, సీతారామపురం
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా
సెల్: 98854 30394


కలామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి–కొత్తపేట
విద్యా బాల మందిర్ లో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆన్ని అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరం లో అక్టోబర్ 15వ తేదీ 1931లో జన్మించారన్నారు. భారతరక్షణ రంగానికి సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో కత్తి పద్మారావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి–మామిడికుదురురూరల్
నగరం భారత్ నగర్ లో దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో సమన్వయ కర్త బత్తుల జనార్ధనారావు అధ్యక్షతన శనివారం డాక్టర్ కత్తి పద్మారావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు, మట్టా సురేష్ తదితరులు కత్తి పద్మారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకష్ణ మాట్లాడుతూ కారంచేడు, చుండూరులో దళితుల మీద జరిగిన దాడుల సంఘటనలో కత్తి పద్మారావు చేసిన న్యాయపోరాటాన్ని వివరించారు. కార్యక్రమంలో చిలకపాటి శ్రీధర్, మందపాటి మధు, మంగం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


వీధుల్లో బ్లీచింగ్ చల్లుతున్న కార్మికులు

వీధుల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి – యానాం
వరదనీరు తగ్గడంతో జిఎంసి బాలయోగి కాలనీ, ఒల్డ్ రాజీవ్‌నగర్, ఫెర్రీరోడ్డు తదితర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. వీధుల్లో పేరుకుపోయిన పూడిక తొలగించి, బ్లీచింగ్‌ను చల్లారు. దోమలు నివారణ మందును పిచికారీ చేశారు.

తోకలంకను సందర్శించిన టిడిపి నేత సంజీవ్

ప్రజాశక్తి–ఆలమూరు
మండలంలోని మూలస్థానానికి 3 కి.మీ దూరం, రావులపాలెం మండలంలోని ఊబలంకకు 14 కి.మీ. ఈ గ్రామ శివారు గౌతమి గోదావరి నదికి ఇవతల ఒడ్డున ఉన్న తోకలంకను నియోజకవర్గ టిడిపి యువనేత బండారు సంజీవ్ శనివారం సాయంత్రం సందర్శించారు. అక్కడ వారికి ధైర్యం చెప్పారు. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులు తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ఉధతిని పరిశీలించి, వరద బాధితులకు ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా 20 కేజీల చొప్పున బియ్యం అందించారు. అక్కడి నుండే నేరుగా ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావుతో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితులు వివరించారు. ఆయన సూచనల మేరకు మెడికల్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు.

పోలీస్‌స్టేషన్లను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి–రామచంద్రపురం
రామచంద్రపురం సర్కిల్ పోలీస్‌స్టేషన్, కె.గంగవరం పోలీస్‌స్టేషన్లను జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు శనివారం సాయంత్రం పరిశీలించారు. నూతనంగా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన రామచంద్రపురం పోలీస్ డివిజన్ పరిధిలోని శాంతిభద్రతలు తదితర అంశాలను అడిగితెలుసుకున్నారు డివిజన్ పనితీరు పట్ల ఎస్‌పి సంతప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకష్ణ, ఇన్‌ఛార్జి సిఐ శ్రీధర్, రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు, కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తూరంగిని కాకినాడలో విలీనం చేయాలి

ప్రజాశక్తి – కాకినాడ
తూరంగి గ్రామాన్ని కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణతేజని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని చింతపల్లి అజయ్‌కుమార్, జోగా అప్పారావు, నరహరి శెట్టి సూరిబాబు నందికొల్ల రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తూరంగి గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి – పెద్దాపురం
నియోజకవర్గ పరిధిలో అపరాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన రాగులు విత్తనాలను శనివారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ ఎన్.ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ జరిగింది. పెద్దాపురం ఏరియా మెట్ట భూముల్లో కర్ర పెండలం దుంప సాగుకు ప్రత్యామ్నాయంగా అపరాల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఎస్ ప్రసాద్, ఎటిఎం ఎ.విష్ణు, సర్పంచులు తుమ్మల నాని, మొయిళ్ళ కృష్ణమూర్తి, కొత్తిం కోటి పాల్గొన్నారు.

జనరల్ నోటీస్

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.08/2024

శ్రీ నంద్యాల శ్రీను, తండ్రి : వెంకటేశ్వర్లు, డోర్ నెం.13-12-16రు, ఇందిరా నగర్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా **...పిటీషనర్**
మరియు
1) జల్లి నాగరాజు, తండ్రి : తెలియదు, డోర్ నెం.12-5-6రు, కేరాఫ్: జయవరపు వారి బిల్డింగ్, రాయిపేట, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2) తాళ్ళ దుర్గా ప్రసాద్, తండ్రి : తెలియదు, డోర్ నెం.3-11-18రు, శాంతి నగర్, సూర్య హాస్పిటల్ వెనుక, పాటిమీద, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3) యస్.కె. సుభాని, తండ్రి : తెలియదు, డోర్ నెం.10-5-7రు, బి.సి. కళ్యాణ మండపం దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
4) షేక్ అఖిలాండేశ్వరి, భర్త : జానీ, డోర్ నెం.12-4-2రు, రాయిపేట, వినాయక గుడి వద్ద, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
5) యస్.కె. నజీమ, భర్త : యస్.కె. సుభాని, డోర్ నెం.10-5-7రు, బి.సి. కళ్యాణ మండపం దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
6) తివారి సింగ్, తండ్రి : సింగ్, డోర్ నెం.10-4-1రు, భద్రం గారి బియ్యపుకొట్టు దగ్గర, చర్చివీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
7) వాలా కుమారి, భర్త : తెలియదు, డోర్ నెం.10-9-17రు, జి.డి.యం చర్చి దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
8) కొల్లా ప్రవీణ్ కుమారి, భర్త : రమేష్ కుమార్, డోర్ నెం.15-3-6రు, సంతమార్కెట్, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
9) పూసరపు దేవి, తండ్రి : సత్యనారాయణ అలియాస్ ఫ్రూట్స్ బాబీ, డోర్ నెం.2-1-9రు, వైఎస్.ఆర్.కాలనీ, కోటసత్తెమ్మ గుడి దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
10) కుమచింగి రాంబాబు, తండ్రి : అప్పన్న, కేరాఫ్ : ముత్యాలమ్మ, డోర్ నెం.11-5-8రు, బిర్రే రామకృష్ణ వీధి, రాయిపేట, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
11) మెస్సర్స్ వరలక్ష్మి రెడీమేడ్ క్లాత్ షోరూమ్, ప్రొ. పులపర్తి విశ్వనాథం అలియాస్ బోస్, గణపతి టాకీస్ రోడ్, డా. రామలక్ష్మి కాంప్లెక్స్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
12) విజ్జిన సునీత, భర్త : రాంబాబు, డోర్ నెం.12-3-2రు చర్చిపేట, లూథరన్ చర్చి దగ్గర, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
13) ద.అఫీషియల్ రిసీవర్ జిల్లా కోర్టు కాంప్లెక్స్, ఏలూరు, ఏలూరు జిల్లా ...రెస్పాండెంట్స్
పిటీషనరు **"శ్రీ సాయి బాబా కనస్ట్రక్షన్స్"** డోర్ నెం.13-12-16రు నందు వ్యాపారం చేసి 1 టు 12 వగైరాల వద్ద అప్పులు చేసి, భారీ మొత్తంలో వ్యాపారము నందు నష్టాలు చవిచూసి అప్పుల బాధ, ఒత్తిడి భరించలేని దయనీయ స్థితిలో గత్యంతరం లేక పిటీషనర్ రెస్పాండెంట్లుపై, పై నెం. ఐ.పి.దాఖలు చేసి వారిని "ఇన్ సాల్వెంట్"గా గుర్తించి ప్రొవిన్షియల్ ఇన్‌సాల్వెన్సీ యాక్టు, అండర్ సెక్షన్ 31 (1) గా జనరల్ ప్రొటెక్షన్ మంజూరు చేయవలసినదని వగైరా రిలీఫ్స్ కోరియున్నారు. కాబట్టి సదరు ఐ.పిలో ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల సదరు **ఐ.పి. వాయిదా ది.31-07-2024 వాయిదా తేదిన గం.10.30 ని॥ల** లగాయతు పై కోర్టు వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

సం/- పెంజెంద్ర సుబ్రహ్మణ్యం
పిటీషనరు తరపు అడ్వకేట్
నిడదవోలు, తూ॥గో॥జిల్లా.
సెల్: 94906 76479, 73967 58488
స్థలం: నిడదవోలు
తేది.: 27-07-2024

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 21/2023

Between:
1. Nallamilli Nageswara Rao
2. Nallamilli Naga Venkata Annapurna Ramadevi
3. Patnala Sailaja
4. Talladi Ramalingeswara Rao
...Petitioners
AND
Balabhadra Veera Venkata Satyanarayana and Others ***...Respondents***

R-1: Balabhadra Veera Venkata Satyanarayana, S/o. Satyanarayana, Hindu, aged 50 years, Avocation: Nil, formerly Proprietor of Katyani Medical & General Stores, D.No. 9-1-6, Isukaveedhi, Water Works Street, Rasjahmundry.
R-4: The Chief Manager, Indian Overseas Bank, Kolamuru
...1, 4 Respondents

పై నెంబరు పిటిషనులో 1, 4వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 29-7-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
20-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ
I.A. No. 982/2022
O.S. No. 145/2018

Between:
కోసూరి రాము @ రాముడు, వగైరాలు
...Petitioners/ Plaintiffs
మరియు
కోసూరి జయ శ్రీ గణేష్, వగైరాలు
...Respondents/ Defendants

ప్రతిపాదింపబడిన పార్టీలు:
R-5: పొన్నాడ గోపి, S/o. వెంకటరమణ, డోర్ నెం. 6-4-1, మునుసుబు గారి వీధి, సూర్యరావు పేట, కాకినాడ.
R-6: పొన్నాడ శ్రీనివాసరావు, S/o. వెంకట రమణ, డోర్ నెం. 6-4-1, మునుసుబు గారి వీధి, సూర్యరావు పేట, కాకినాడ.

మహారాజశ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారము పై ఉదహరించిన పార్టీలకు తెలియజేయునది ఏమనగా, ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినను మీరు సమన్లు తీసుకొనుటకు నిరాకరించుట వలన ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు అమలు చేసే ఉద్దేశ్యముతో మీకు తెలియజేయునది ఏమనగా, సదరు కేసు ది.వి. 02-8-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ప్రతిపాదిత పార్టీలైన మీరు **ది.వి. 02-8-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** సదరు పైన ఉదహరించిన కోర్టుకు హాజరయి మీకు వున్న ఆక్షేపణలు, అభ్యంతరములు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో సదరు పిటిషన్ విచారణ జరిపి మీ పరోక్షములో సదరు పిటిషన్‌ను తీర్మానము చేయుదురని, మీ ఇరువురికి ఈ పత్రిక పబ్లికేషన్ ద్వారా తెలియజేయునది.

K.JOHN JOSEPH
Advocate, Kakinada
Cell: 7702946663